
లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 55 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని సీఎంఆర్‌ఎఫ్ పథకం ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, నాయినేని చంద్రకాంత్‌రావు, జనార్దన్ రెడ్డి, సత్యనారాయణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు త్వరలో సభ్యత్వ కార్డులు


సమస్యలు తెలుసుకుంటున్న మెట్టు సాయికుమార్ తదితరులు

మత్స్య కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్

కూకట్‌పల్లి: ఆన్‌లైన్ విధానంతో మత్స్యకారులకు త్వరలో సభ్యత్వ కార్డులు అందజేస్తామని, వారికే ఫిష్ మార్కెట్‌లో వ్యాపారం చేసుకోవడానికి అర్హత ఉంటుందని మత్స్య కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ పోస్టాఫీస్ క్వార్టర్స్ పక్కన ఉన్న ఫిష్ మార్కెట్‌ను బుధవారం సందర్శించారు. షిష్ మార్కెట్‌లో తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలపై విచారణ జరుపుతామన్నారు. సభ్యులు కాని వారికి మార్కెట్‌లో వ్యాపారం చేసుకోవడానికి అవకాశాలు ఉండవన్నారు. నిజమైన మత్స్యకారులను ఇబ్బంది పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ పూర్ణిమ సింగ్, జిల్లా ఫిషర్మెన్ ఛైర్మన్ మన్నె రాజు, వైస్ ఛైర్మన్ కాపర్తి కృష్ణ మోహన్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్‌పల్లి మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య, సంజీవరావు, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మత్స్యకారులు పాల్గొన్నారు.

ఫలహారం బండి ఊరేగింపు

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీ, ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోనాల నిధులు విడుదల చేయటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్‌రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హరినాథ్, ఎండీ ఇబ్రహీం, రాజేందర్, చంద్రమోహన్ సాగర్, ఎర్ర లక్ష్మయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.


పీజేఆర్ నగర్‌లో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

ఓసీ సంఘం విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షురాలిగా హన్సికరెడ్డి


హన్సికరెడ్డికి నియామకపత్రాన్ని అందజేస్తున్న వెంకట సుబ్బారెడ్డి తదితరులు

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి సప్తగిరి కాలనీలో ఓసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి నివాసంలో బుధవారం ఓసీ సంఘం సమావేశం జరిగింది. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షురాలిగా హన్సికరెడ్డిని నియమిస్తూ ఓసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకట సుబ్బారెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఓసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, రాయలసీమ ఐటీ విభాగం అధ్యక్షుడు సురేష్ కుమార్, రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్‌రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు

ఓల్డ్ బోయిన్‌పల్లి: పురుష్ నసీరుద్దీన్ షా దర్గా ఉర్సు ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. దర్గా వద్ద ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 2, 3 తేదీల్లో జరిగే ఉర్సు ఉత్సవాల సందర్భంగా ముస్లింలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఉర్సు జరిగే ప్రాంతంలో తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులతో చర్చించామని తెలిపారు. లైటింగ్, పారిశుద్ధ్య నిర్వాహణ కోసం జీహెచ్‌ఎంసీ సిబ్బందిని నియమించామన్నారు. కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, నాయకులు కర్రె జంగయ్య, పోలీసు అధికారులు, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


దర్గా ప్రాంతంలో ఏర్పాట్లపై చర్చిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

ఆపరేషన్ కోసం ఆర్థికసాయం

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ ప్రాంతానికి చెందిన చందు కారు ప్రమాదంలో గాయపడ్డాడు. కాలుకి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో విషయం తెలుసుకున్న బీఎస్‌బీవై ట్రస్ట్ ఛైర్మన్ బీఎస్ వీరు యాదవ్ బుధవారం చందుని పరామర్శించి ఆర్థికసాయాన్ని అందజేశారు.


ఆర్థికసాయం అందజేస్తున్న బీఎస్ వీరు యాదవ్

ఆదాయం ఫుల్ సౌకర్యాలు అంతంతే..

ఇదీ లింగంపల్లి రైల్వే స్టేషన్ దుస్థితి

శేరిలింగంపల్లి: నగర శివారులో అత్యధిక ఆదాయం, అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించే స్టేషన్‌గా 'లింగంపల్లి' రైల్వేస్టేషన్ గుర్తింపు పొందింది. ఐటీకారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్ నాలెడ్జి సిటీ ప్రాంతానికి ఇదే అతిపెద్ద రైల్వే స్టేషన్ కావడం, దూరప్రాంతాలకు రాకపోకలు నిర్వహించే ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లే కాకుండా ఎంఎంటీఎస్ రైళ్లు కూడా ఇక్కడి నుంచే ప్రారంభించడంతో ఈ స్టేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఉంది. అయితే ఆ స్థాయిలో సౌకర్యాలు లేవు.



▲ లింగంపల్లి రైల్వే స్టేషన్

4,5 ప్లాట్‌ఫారమ్‌లలో ప్రయాణికుల అవస్థలు

- లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో పూర్తి స్థాయిలో కవర్డ్ షెడ్స్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు.
- ముఖ్యంగా 4,5 ప్లాట్‌ఫారమ్‌లలో కవర్డ్ షెడ్స్ పూర్తి స్థాయిలో లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు.
- ఈ ప్లాట్‌ఫారమ్‌ల నుంచే అమరావతి, దేవగిరి ఎక్స్‌ప్రెస్, నారాయణాద్రి, గౌతమి ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళతాయి.
- ఈ ప్లాట్‌ఫారమ్‌లలో ఒకే షెడ్డు ఉండటంతో వర్షం వస్తే వికారాబాద్ వైపు ఉన్న ప్రయాణికులు తడుస్తూ, వేసవి కాలంలో ఎండుతూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది.
- ఆయా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అటు, ఇటూ చివరలో జనరల్ బోగీల్లో ప్రయాణించేవారి ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అందుకే పూర్తిస్థాయిలో షెడ్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఇంకా పరిష్కరించాల్సినవి

- రైల్వే స్టేషన్‌లో డ్రాపింగ్, పికప్ కోసం 6వ ప్లాట్ ఫారమ్‌లోని పార్సిల్ సెంటర్ సమీపంలో పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తే ప్రయాణికుల ఇబ్బందులు తొలగుతాయి.
- లింగంపల్లి రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫారమ్-11 వైపు కార్లు, ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసేందుకు షెడ్లు నిర్మించాలి.
- లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్ 1,2 కలుపుతూ ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని లిఫ్ట్‌లతో చందానగర్ వైపు నిర్మించాలి.
- స్టేషన్‌లోని వికారాబాద్‌కు వెళ్లే వైపు ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జికి ప్లాట్‌ఫారం 2, 4 లలో ఎస్కలేటర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.
- స్టేషన్‌లో ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఎస్కులేటర్లు 24 గంటలకు పనిచేసేలా చూడాలి
- స్టేషన్‌లో రైల్వే పోర్టర్స్ సంఖ్యను మరింతగా పెంచాల్సిన అవసరాన్ని ఉన్నతాధికారులు గుర్తించాలి
- ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా లాక్ రూమ్ సౌకర్యం కల్పించాలి.
- లింగంపల్లి రైల్వే స్టేషన్ నుంచి బీహెచ్‌ఈఎల్, ఇతర ప్రాంతాలకు బస్ సౌకర్యం అందుబాటులోకి తేవాలి.
- స్టేషన్‌కు రావడానికి అప్రోచ్ రోడ్ మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు తగిన చర్యలు చేపట్టాలి
- ప్రతి ప్లాట్‌ఫారమ్‌పై దివ్యాంగుల కోసం వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచాలి.


స్టేషన్‌లోని 4,5 నంబర్ల ప్లాట్‌ఫారాలలో షెడ్లు లేని దృశ్యాలు

నేతల ముందస్తు అరెస్ట్

జగద్గిరిగుట్ట : బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో బుధవారం డివిజన్ నుంచి తరలి వెళ్తున్న మహిళా మోర్చా నాయకురాళ్లను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్, కార్పొరేటర్ రావుల శేషగిరి స్టేషన్‌కు వెళ్లి వారిని పరామర్శించారు. ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరించడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. రాజమణి, వసుంధర, గీత తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

అఘాయిత్యాలను అరికట్టడంలో విఫలం

కుత్బుల్లాపూర్: మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సరిత అన్నారు. బుధవారం బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి సందర్భంగా కొంపల్లిలోని ఆమె నివాసంలో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకుని పేట్‌బషీరాబాద్ స్టేషన్‌కు తరలించారు.

వృద్ధుడి ఆత్మహత్య

సుభాష్‌నగర్: ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఏపీకి చెందిన సుబ్బారావు (65) సాయిబాబా నగర్‌లో నివాసముంటున్నాడు. స్థానికంగా ఉన్న ఓ స్క్రాప్ దుకాణంలో ఆరు సంవత్సరాలుగా వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్యకు కుమారుడు, రెండవ భార్యకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బుధవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జోనల్ కమిషనర్‌కు కార్మిక నాయకుల వినతి

కూకట్‌పల్లి: మూసాపేట సర్కిల్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు తెలంగాణ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా శానిటేషన్‌కు సంబంధించిన సామగ్రి ఇవ్వటం లేదన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన కార్మికులకు, ఎస్‌ఎఫ్‌ఏలకు ఎన్నికల డబ్బులు ఇవ్వలేదని, వాటిని అందజేయాలని కోరారు. తదితర సమస్యలను వివరించారు. కార్యక్రమంలో చిరు నీలం, సర్సింహ, రమేష్, సాయికుమార్, లక్ష్మీపవన్, కృష్ణ కుమార్, దేవరాజ్, మల్లికార్జున్, మల్లేష్, సంజీవ్‌కుమార్, వీరస్వామి పాల్గొన్నారు.


జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆస్తిపన్ను చెల్లించకుంటే చర్యలు


సర్వే చేస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

ఆల్విన్‌కాలనీ: ఆస్తిపన్ను చెల్లించకుండా నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని కూకట్‌పల్లి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సందేశ్ చందు శ్రీ వాస్తవ్ హెచ్చరించారు. బుధవారం కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని హైదర్‌నగర్ డివిజన్‌లో ఆస్తి పన్ను సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాణిజ్య భవనాలు, పన్ను పరిధిలోకి రాని ఇళ్లు, అనుమతులు లేని అపార్టుమెంట్‌లు, పన్ను పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించేందుకు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సంబంధించిన నివాసయోగ్య పత్రం, విద్యుత్ బిల్లు, వాటర్ బిల్లు, ఇంటి యజమాని గుర్తింపు కార్డు, తాజా ఆస్తి పన్ను చెల్లింపు రసీదులు, వాణిజ్య భవనాలు, ట్రేడ్ లైసెన్స్ వివరాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆస్తి పన్ను చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ రమేష్, జీఐఎస్ సర్వే టీం తదితరులు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రాలు అందుకున్న ఉద్యోగులతో డీఎం హరి

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

మూసాపేట: ఉద్యోగులు కలిసికట్టుగా పని చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ హరి అన్నారు. లక్షే లక్ష్యంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు జోడీలకు బుధవారం బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రూ.1001, రెండవ బహుమతి రూ.751, మూడవ బహుమతి రూ.500, ప్రతి 10 మంది డ్రైవర్లు, కండక్టర్లకు, మెకానిక్‌లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు, కండక్టర్లు కలిసి పని చేయటం వల్ల ఉత్తమ జోడీగా నిలవవచ్చని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌చార్జి శ్రీలత, ఎంఎఫ్ రాజేశ్వరి, డిపో అవార్డు గ్రహీతలు డ్రైవర్లు బి.రాజిరెడ్డి, బి.లింగయ్య, ఎం.రాఘవయ్య, కండక్టర్లు ఎం.శైలజ, జె.రుద్రరాజు, జి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గెలిపించండి.. ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతా

మోతీనగర్: సంక్షేమ సంఘాల కమిటీల్లో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం తనకు ఉన్నదని, గెలిపిస్తే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతానని శ్రీ వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న కాయితి యాదవ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన తన మద్దతుదారులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరి సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. 4న జరిగే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.


ప్రచారంలో పాల్గొన్న యాదవరెడ్డి

నిర్దేశిత లక్ష్యాలకు తగ్గట్టుగా రుణాలు అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



సాక్షి,సిటీబ్యూరో: నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలని, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి బ్యాంకర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో ఆయన డీసీసీ, డీఎల్‌ఆర్సీ సమావేశాన్ని నిర్వహించారు. చేతివృత్తుల వారికీ పీఎం విశ్వకర్మ స్కీం ద్వారా ఆర్థిక సహాయం అందించి, అంతరించిపోతున్న హస్త కళలకు జీవం పోయాలన్నారు. ఈ స్కీంలో దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని జిల్లా స్థాయిలో దరఖాస్తులను పరిశీలించి అర్హులైనవారికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు కార్డు పొందిన వారికీ అవసరమైన ఉపకరణాలు పీఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగా రూ.50 వేలు , రెండు, మూడు విడతలలో రూ.లక్ష, నుంచి రెండు లక్షలు వరకు అందజేస్తారన్నారు. పట్టణ ప్రాంతమైన మేడ్చల్ జిల్లాలోని యువతకు ఉన్నత విద్యకు ఎక్కువశాతం రుణాలు అందించడం ద్వారా ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్తుకు బాట వేసుకునే అవకాశముంటుందన్నారు.

పంట రుణాలు ఇవ్వాలి

రైతులకు పంట రుణాలు, టర్మ్ రుణాలు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పరిశ్రమలు, డీఆర్‌డీఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్ధిదారులకు మంజూరు చేయాలని కోరారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణీత గడువులోగా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకులో దరఖాస్తులు పెండింగులో లేకుండా చూసుకోవాలని, తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగిన రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు.

మహిళా గ్రూపులకు..

స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహనా కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు. రెండో దశ రైతు రుణ మాఫీ పూర్తయినందున బ్యాంకర్లు పంట రుణాల పునరుద్ధరణ వేగవంతం చేయాలన్నారు. అదనపు కలెక్టరు వివిధ ప్రభుత్వ ప్రాయోజిత పథకాల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం శ్రీలక్ష్మి శ్రావ్య, కెనరా బ్యాంకు డీజీఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఆర్‌బీఐ అధికారి పల్లవి , నాబార్డ్ డిడిఎం పి.అఖిల్, కృష్ణకాంత్ రాయ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోజెస్, జిల్లా వ్యవసాయాధికారి మేరీ రేఖ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, ఆయా బ్యాంకుల మేనేజర్లు, ఆర్బీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ


బ్యాగులను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు తదితరులు

బాలానగర్: రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో బుధవారం బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, ఉపాధ్యాయులు, బీఆర్‌ఎస్ నాయకులు, కాలనీ అధ్యక్షులు పాల్గొన్నారు.

పని ఇప్పిస్తానని .. కత్తితో గాయపరిచి పరార్

జీడిమెట్ల: నగరంలో పని ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి కత్తితో గాయపరిచి ఉడాయించిన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బతుకమ్మ కొండకు చెందిన యాది(27)కి నిజామాబాద్ పట్టణంలో శ్రీనివాస్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. శ్రీనివాస్ యాదికి మాయమాటలు చెప్పి ఉద్యోగం ఇప్పిస్తానని మంగళవారం జీడిమెట్లకు తీసుకొచ్చాడు. అనంతరం ఇద్దరు కలిసి ఓ వైన్‌షాపు వద్ద రాత్రి వరకు మద్యం తాగారు. మళ్లీ బుధవారం ఇద్దరు కలిసి మధ్యాహ్నం షాపూర్‌నగర్‌లోని ప్రాంతంలోని ఓ మద్యం దుకాణంలో మద్యం తాగారు. మత్తులోనే శ్రీనివాస్ యాది వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని గొడవ చేశాడు. దీనికి యాది ఒప్పుకోకపోవడంతో ముఖంపై శ్రీనివాస్ దాడికి పాల్పడ్డాడు. అనంతరం యాదిని షాపూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వదిలి పారిపోయాడు. విషయం తెలుసుకున్న డాక్టర్లు యాదిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమైపోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌ను అడుగగా.. తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

హాజరు వేసుకొని డుమ్మా కొడితే చర్యలు

కుత్బుల్లాపూర్ : పారిశుద్ధ్య కార్మికులు హాజరు వేసుకొని విధులకు డుమ్మా కొట్టే వారిపై చర్యలు తీసుకుంటామని కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహ అన్నారు. పేట్ బషీరాబాద్, చింతల్, పైప్‌లైన్ రోడ్డు, సుభాష్ నగర్ ప్రాంతాల్లో బుధవారం ఉదయం నుంచి పలు కాలనీలో కార్మికుల పనితీరును పరిశీలించారు. ఇటీవల పలువురు హాజరు వేసుకున్న తర్వాత ఇంటికి వెళ్లిన వారిపై ఆరా తీశారు.

వసూళ్లపై సమీక్ష

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. పన్నులు వసూలు చేసే విషయంపై టార్గెట్ విధించారు. ప్రతి రోజు రెండు కోట్ల రూపాయలను వసూలు చేయాలని స్పష్టం చేశారు. ప్రజలు సహకరించాలని కోరారు.

బాధ్యతగా విధులు నిర్వహించిన వారిని గుర్తుంచుకుంటారు


సైబరాబాద్ కమిషనరేట్‌లో ..


పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సన్మానించిన కమాండెంట్ సన్నీ

- సైబరాబాద్ జాయింట్ కమిషనర్ డి జోయల్‌డేవిస్

రాయదుర్గం: పదవీ విరమణ అనంతరం కుటుంబంతో హాయిగా గడపాలని సైబరాబాద్ జాయింట్ కమిషనర్ డి జోయల్‌డేవిస్ సూచించారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో 8 మంది పోలీస్ అధికారుల పదవీవిరమణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధులను బాధ్యతగా నిర్వహించిన వారిని అందరూ గుర్తుంచుకుంటారన్నారు. కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి ఏడీసీపీ (అడ్మిన్) రవిచందన్‌రెడ్డి, ఆర్ఐ హిమకర్, ఏఎస్ఐ కోఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి మల్లేశం, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కొండాపూర్ బెటాలియన్‌లో..

గచ్చిబౌలి: పదవీ విరమణ అనేది ఉద్యోగంలో సాధారణమని కొండాపూర్ 8వ బెటాలియన్ కమాండెంట్ సి.సన్నీ పేర్కొన్నారు. బుధవారం కొండాపూర్ 8వ బెటాలియన్‌కు చెందిన పలువురు ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఏఆర్‌ఎస్‌ఐలు ఎస్.జేమ్స్, బాబూజీ, ఎస్.చంద్రశేఖరన్ ,బాలచంద్రలు పదవీ విరమణ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి.వి.రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, హనుమాన్, పార్థసారథి, సీతారాం పాల్గొన్నారు.

ఎస్కీలో..

రాయదుర్గం: పదవీ విరమణ జీవితంలో అందరికీ తప్పదని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఎస్కీ) డైరెక్టర్ డా.రామేశ్వరరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఎస్కీ కార్యాలయంలో ఎస్‌పీజీఎస్ డిప్యూటీ మేనేజర్ నాంపల్లి నర్సింహ పదవీ విరమణ చేయగా ఆయనను డైరెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.